తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
5 జూలై 2026
పేజీలు : 08



- ప్రజాప్రతినిధులు, అధికారులు, వెండర్లు కలిసి కృషి చేయాలి
- 5186 సర్వీసులకు సోలార్ వ్యవస్థలు.. 2000 ఇప్పటికే పూర్తి
- గ్రామస్థాయిలో అవగాహన, సహకారం కీలకం

# దేశంలోనే తొలి సోలార్ మోడల్ మండలం కొడంగల్

## సమష్టి సహకారంతో నెల రోజుల్లో రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు

*దేశంలోనే తొలి సోలార్ మోడల్ మండలంగా కొడంగల్‌ను తీర్చిదిద్దే ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, వెండర్లు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని టీజీ రెడ్కో వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.డి. ముషారఫ్ అలీ ఫరూఖీ, ఐఏఎస్ పిలుపునిచ్చారు. గృహజ్యోతి పథకం కింద 5,186 విద్యుత్ సర్వీసులకు రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు మంజూరు చేయగా, ఇప్పటికే సుమారు 2,000 సర్వీసుల్లో పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. మిగిలిన పనులను రాబోయే నెల రోజుల్లో పూర్తి చేసి కొడంగల్‌ను దేశంలోనే మొదటి సోలార్ మోడల్ మండలంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.*

**కొడంగల్, జూలై 4 (జనం సాక్షి):**
దేశంలోనే తొలి సోలార్ మోడల్ మండలంగా కొడంగల్‌ను తీర్చిదిద్దే ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, వెండర్లు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని టీజీ రెడ్కో వైస్ చైర్మన్ ఎ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.డి. ముషారఫ్ అలీ ఫరూఖీ, ఐఏఎస్ పిలుపునిచ్చారు.
కొడంగల్ కాడా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. గృహజ్యోతి పథకం కింద ఉన్న 5,186 విద్యుత్ సర్వీసులకు రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేసేందుకు

మిగితా 2లో




## ఘనంగా.. అనురాగ్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

- 2,789 మంది విద్యార్థులకు పట్టాలు
- పద్మశ్రీ చింతకింది మల్లేశంకు గౌరవ డాక్టరేట్ ప్రదానం
- ఏఐ నైపుణ్యాలే భవిష్యత్ విజయానికి పునాది: డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి
- పరిశ్రమల ప్రముఖుల సమక్షంలో వైభవంగా నిర్వహించిన 3వ వార్షిక స్నాతకోత్సవం



లోపలి పేజీలో

## ఇళ్లస్థలాల బాధితులకు వెంటనే న్యాయం చేయాలి

- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం
- హిమాయత్ నగర్ 60 గజాల ఇళ్లస్థలాల బాధితులకు బీజేపీ అండగా ఉంటుందని భరోసా



## వీబీజీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలి

- ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలో అమలు చేయాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనునాయక్



లోపలి పేజీలో



లోపలి పేజీలో

## ఏకోటౌన్షిప్‌ను వెంటనే రద్దు చెయ్యాలి

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- సిద్దాపూర్ భూముల పరిశీలన

## అభివృద్ధి-అండదండలు రెండూ ప్రజలకే

- రామంతాపూర్ డివిజన్‌లో రూ.97 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అనారోగ్యంతో ఉన్న బీఆర్ఎస్ నాయకురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే
- ప్రజల సమస్యలు, కష్టాల్లో అండగా నిలుస్తున్న బండారి లక్ష్మారెడ్డి



లోపలి పేజీలో

# అభివృద్ధి-అండదండలు రెండూ ప్రజలకే

- రామంతాపూర్ డివిజన్‌లో రూ.97 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అనారోగ్యంతో ఉన్న బీఆర్ఎస్ నాయకురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే
- ప్రజల సమస్యలు, కష్టాల్లో అండగా నిలుస్తున్న బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూలై 4 (జనం సాక్షి):** ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు వారి కష్టసుఖాల్లో అండగా నిలవడమే ప్రజాప్రతినిధి బాధ్యత అని చూపుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మరోసారి మానవీయత చాటారు. ఒకవైపు నియోజకవర్గంలో తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థలను బలోపేతం చేసే లక్ష్యంతో రూ.97 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయగా, మరోవైపు అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకురాలు శ్రీమతి లక్ష్మిని ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. వెంకట్‌రెడ్డి నగర్, రామంతాపూర్ డివిజన్‌ల పరిధిలో ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న తాగునీటి పైప్‌లైన్లు, సీవరేజ్ వ్యవస్థ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు సిద్ధం చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో మొత్తం రూ.97 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. కాలనీల్లో పెరుగుతున్న జనాభా, పాతబడి పోయిన పైప్‌లైన్లు, వర్షాకాలంలో మురుగునీటి సమస్యల నేపథ్యంలో ఈ పనులు అత్యంత కీలకమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

నెహ్రూ నగర్‌లో రూ.8 లక్షలతో 100 మి.మీ. వ్యాసం వాటర్‌లైన్, బాలాజీ నగర్-శ్రీరామ కాలనీలో రూ.15 లక్షలతో 100 మి.మీ. వ్యాసం వాటర్‌లైన్, శ్రీనగర్ కాలనీలో రూ.10 లక్షలతో 300 మి.మీ. వ్యాసం సీవరేజ్ లైన్, సత్యనగర్‌లో రూ.24 లక్షలతో 200 మి.మీ. వ్యాసం సీవరేజ్ లైన్, లక్ష్మీ శ్రీకాంత్ నగర్‌లో రూ.40 లక్షలతో 300/200 మి.మీ. వ్యాసం సీవరేజ్ లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయితే తాగునీటి సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు మురుగునీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యలు గణనీయంగా తగ్గే అవకాశముందని అధికారులు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల అనంతరం రామంతాపూర్ డివిజన్‌లోని అరవింద్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు శ్రీమతి లక్ష్మి (భర్త: లక్ష్మీనారాయణ) అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆమె నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పడంతో పాటు అవసరమైన వైద్య సేవలు అందేలా చూడాలని సంబంధిత వారికి సూచించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఎలాంటి అవసరం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, వ్యక్తిగత కష్టసమయాల్లో ప్రజలకు అండగా నిలవడంలోనూ ఎమ్మెల్యే చూపుతున్న చొరవను స్థానికులు అభినందించారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలతో నిరంతర అనుబంధాన్ని కొనసాగిస్తున్న ప్రజాప్రతినిధిగా బండారి లక్ష్మారెడ్డి వ్యవహరిస్తున్నారని పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో వాటర్ వర్క్స్ మేనేజర్ రవీందర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దేశంలోనే తొలి సోలార్ మోడల్ మండలంగా కొడంగల్

అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిలో 2,418 సర్వీసులు సాంకేతికంగా అనుకూలంగా గుర్తించగా, ఇప్పటికే సుమారు 2,000 సోలార్ వ్యవస్థల ఏర్పాటు పూర్తయిందని, మిగిలిన పనులను కూడా రాబోయే నెల రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులను మి/స్ క్లారో ఎనర్జీ లిమిటెడ్ మరియు మి/స్ హిందుస్తాన్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థలు చేపడుతున్నాయని తెలిపారు. సోలార్ మోడల్ మండలం లక్ష్యాన్ని నిర్ణీత గడువులోగా సాధించాలంటే సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధుల సహకారం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడం, అర్హులైన లబ్ధిదారులను ప్రోత్సహించడం, స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించడం ద్వారా కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయవచ్చన్నారు.

సమీక్ష సమావేశంలో పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో జరుగుతున్న పనుల వివరాలు, లబ్ధిదారుల జాబితా తమకు అందుబాటులో లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన టీజీ రెడ్కో వైస్ చైర్మన్ ఽ మేనేజింగ్ డైరెక్టర్ వెంటనే టీజీ రెడ్కో అధికారులు, సంబంధిత వెండర్లకు ఆదేశాలు జారీ చేస్తూ, ప్రతి గ్రామానికి సంబంధించిన లబ్ధిదారుల జాబితాను కాడా అధికారుల ద్వారా ఆయా సర్పంచులకు అందజేయాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులతో పంచుకోవాలని సూచించారు. అదేవిధంగా వెండర్లు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా మౌంటింగ్ స్ట్రక్చర్లకు సరైన గ్రౌటింగ్, సమర్థవంతమైన ఎర్తింగ్, లైట్నింగ్ ప్రొటెక్షన్, నీడలేని ప్రదేశాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. టీజీఎస్పీడీసీఎల్ అధికారులు నెట్ మీటర్ల ఏర్పాటు, గ్రిడ్ సింక్రొనైజేషన్ ప్రక్రియలను వేగవంతం చేసి లబ్ధిదారులు త్వరితగతిన సోలార్ విద్యుత్ ప్రయోజనాలు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం శ్రీ ఎం.డి. ముషారఫ్ అలీ ఫరూఖీ, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారులు ఇప్పటికే ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన పనులను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేసి, కొడంగల్‌ను దేశంలోనే తొలి సోలార్ మోడల్ మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, కాడా స్పెషల్ ఆఫీసర్ వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, వైస్ చైర్మన్ శంకర్ నాయక్, టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ నర్సిములు, టీజీ రెడ్కో జనరల్ మేనేజర్ జి.ఎస్.వి. ప్రసాద్, టీజీ రెడ్కో అధికారులు, రెవెన్యూ, పంచాయతీరాజ్, డిస్కం అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వెండర్లు పాల్గొన్నారు.

## ఇళ్లస్థలాల బాధితులకు వెంటనే న్యాయం చేయాలి

**మొయినాబాద్: జూలై 4 (జనం సాక్షి):** హిమాయత్ నగర్ 60గజాల ఇళ్ల స్థలాల బాధితులకు న్యాయం జరిగేంతవరకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని బీజేపీ మాజీ ఎమ్మెల్యే రత్నం తెలిపారు. గత తొమ్మిది రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న హిమాయత్ నగర్ గ్రామస్థులకు శనివారం బీజేపీ నాయకులు మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రత్నం మాట్లాడుతూ హిమాయత్ నగర్ గ్రామస్థులకు న్యాయం జరిగేంతవరకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. 60గజాల ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడం దారుణమని చెప్పారు. గతంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య ఇక్కడ ఇళ్ల స్థలాల కోసం శిలాఫలకం ప్రారంభించిన విషయాన్ని మరిచిపోయాడని విమర్శించారు. గ్రామస్తులందరూ ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని వారికి బీజేపీ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని చెప్పారు. నాలుగు యువజన సంఘాల నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొనడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్, మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు మాదాపురం శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి, మోర నరసింహారెడ్డి. మాధవరెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ షాబాద్ కిషన్, హిమాయత్ నగర్ మాజీ సర్పంచ్ పల్లగొల్ల మల్లేష్ యాదవ్, బాత్కు ప్రభాకర్ యాదవ్, జల్లెల రవి యాదవ్, ఆయా యువజన సంఘాల అధ్యక్షులు కుమ్మరి విఠల్, కట్టమీది శ్రీను, కరీం, గోపాల్ నాయక్ హిమాయత్ నగర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాఠశాల గోడపై చెట్లు పెరుగుతున్నాయి

**బంట్వారం జులై 4 (జనం సాక్షి) :** బంట్వారం మండలంలోని బొపునారం గ్రామం లోని ప్రాథమిక పాఠశాల అదనపు గదిపై ఓ మొక్క వేర్లు గోడను చీలు స్తోంది. భవనం కూడా శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. కిటికీలు లేక ఇటుకలు పెట్టి కాలం వెళ్లదీస్తున్నారు. సంబంధిత అధికా రులు స్పందించి శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించి అదనపు భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# ఘనంగా.. అనురాగ్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

- 2,789 మంది విద్యార్థులకు పట్టాలు
- పద్మశ్రీ చింతకింది మల్లేశంకు గౌరవ డాక్టరేట్ ప్రదానం
- ఏఐ నైపుణ్యాలే భవిష్యత్ విజయానికి పునాది: డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి
- పరిశ్రమల ప్రముఖుల సమక్షంలో వైభవంగా నిర్వహించిన 3వ వార్షిక స్నాతకోత్సవం




**ఘట్కేసర్, జూలై 4 (జనం సాక్షి):** అనురాగ్ విశ్వవిద్యాలయం 3వ వార్షిక స్నాతకోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, సైన్సెస్, వ్యవసాయ విభాగాలకు చెందిన మొత్తం 2,789 మంది విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, పారిశ్రామిక రంగ ప్రముఖులు పాల్గొని పట్టభద్రులను అభినందించారు. ఈ ఏడాది పట్టభద్రుల్లో 2,193 మంది బీటెక్, 44 మంది పీహెచ్‌డీ, 155 మంది ఎంబీఏ, 90 మంది ఎంసీఏ, 88 మంది బీ.ఫార్మసీ, 74 మంది బీబీఏ విద్యార్థులు ఉండగా, ఫార్మసీ, టెక్నాలజీ, వ్యవసాయం, మేనేజ్‌మెంట్ రంగాలకు చెందిన పీజీ, డాక్టోరల్ కోర్సుల విద్యార్థులకు కూడా పట్టాలు అందజేశారు. చేనేత రంగంలో వినూత్న ఆవిష్కరణలతో వేలాది మంది నేత కార్మికుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన పద్మశ్రీ చింతకింది మల్లేశంకు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. సమాజానికి ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ గౌరవాన్ని అందజేసినట్లు యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ చైర్మన్, జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు (ఏఐ) ఉద్యోగాలను తొలగించదని, అయితే ఏఐలో నైపుణ్యం సాధించినవారే భవిష్యత్తులో ముందంజలో ఉంటారని అన్నారు. తెలంగాణలో బీటెక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సును ప్రారంభించిన తొలి విశ్వవిద్యాలయంగా అనురాగ్ విశ్వవిద్యాలయం నిలిచిందని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, నిరంతర అభ్యాసాన్ని కొనసాగించాలని పట్టభద్రులకు సూచించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐఐ చైర్మన్, రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ, ఏఐ యుగంలోనూ సమస్యలను శాస్త్రీయ దృక్పథంతో పరిష్కరించే ఇంజినీరింగ్ ఆలోచనా విధానమే శాశ్వత విలువ కలిగిందన్నారు. ఏఐని అవకాశంగా స్వీకరించి నిరంతర అభ్యాసంతో ముందుకు సాగాలని పట్టభద్రులకు సూచించారు. విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డా. యు.బి. దేశాయ్ మాట్లాడుతూ, సాంకేతిక నైపుణ్యాలతో పాటు సామాజిక బాధ్యత కలిగిన నిపుణులను తీర్చిదిద్దడమే విశ్వవిద్యాలయ లక్ష్యమని చెప్పారు. నిజాయితీ, బాధ్యత, ఆవిష్కరణ విలువలను జీవితాంతం కొనసాగించాలని పట్టభద్రులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహీంద్రా అండ్ మహీంద్రా, ధృవ స్పేస్, క్వాల్‌కామ్, డెలాయిట్, పీడబ్ల్యూసీ, పెప్సికో, ఎల్‌టీఐమైండ్‌ట్రీ, సీమెన్స్, కార్వీ ఫిన్‌టెక్ తదితర ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. పరిశ్రమలతో విశ్వవిద్యాలయం నెలకొల్పిన బలమైన అనుబంధానికి ఇది నిదర్శనమని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్లు, విభాగాధిపతులు, డైరెక్టర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. పట్టభద్రులు తమ వృత్తి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ సమాజానికి, దేశానికి బాధ్యతాయుతమైన పౌరులుగా సేవలందించాలని విశ్వవిద్యాలయం ఆకాంక్షించింది.

# ఏకోటౌన్షిప్‌ను వెంటనే రద్దు చెయ్యాలి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** భారాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే సిద్దాపూర్ శివారులో ఐటీ కారిడార్ కు అడుగులు పడేవని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. కొత్తూరు మండలం సిద్దాపూర్ శివారులో టీజీఐఐసీ పరిధిలోని 86 ఎకరాల భూమిని ఏకో టౌన్షిప్ ఏర్పాటు కోసం జిహెచ్ఎంసికి బదిలీ చేస్తూ ఇటీవల జీవో 641 జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం పార్టీ నేతలతో కలిసి ఆయన డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సిద్దాపూర్ గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాల కోసం నాటి బిఆర్ఎస్ సర్కారు సిద్ధాపూర్ శివారులో సుమారు 340 ఎకరాలను సేకరించిందని తెలిపారు. స్థానికులకు ఉద్యోగాలతో పాటు, కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్పడంతో రైతులు భూములు ఇచ్చేందుకు ఒప్పుకున్నారని ఆయన మరోసారి గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో షాద్ నగర్ నియోజకవర్గానికి వచ్చిన కేసిఆర్, కేటీఆర్ కు సిద్దాపూర్ భూముల్లో ఐటీ కారిడార్ ఏర్పాటుకు విన్నవించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. పారిశ్రామిక ప్రాంతంలో కాలుష్యం తప్ప, చదువుకున్న యువతకు కొలువులు లేవని చెప్పడంతో కేటీఆర్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. భారాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి సిద్దాపూర్ భూముల్లో ఐటీ కారిడార్ ఏర్పాటుకు అడుగులు పడేవని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజాభిప్రాయాలకు విలువ లేదా

ఏకో టౌన్షిప్ ఏర్పాటును స్థానిక ప్రజలు వ్యతిరేకిస్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం వారి అభిప్రాయాలకు విలువ ఇవ్వడం లేదని జీవో 641 తో స్పష్టం అయిందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ విమర్శించారు. ఆధునిక పరిజ్ఞానంతో ఘన వ్యర్థాలను కాలుష్య రహితంగా నిర్వీర్యం చేస్తామని చెప్పే ప్రభుత్వానికి ఆయన సూటిగా ఓ ప్రశ్న వేశారు. ఆ టెక్నాలజీ ఏదో జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ లోనే ఏర్పాటు చేసి అక్కడి ప్రజల సమస్యను తీర్చాలని కోరారు. కానీ, మహానగరం చెత్తను టన్నుల కొద్ది సేకరించి కిలోమీటర్ల మేర ప్రయాణించి.. సిద్దాపూర్ లో డంపుచేసి.. నిర్వీర్యం చేయడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అని లెక్కించారు. భారీ వ్యయంతో కూడుకున్న ఈ ప్రాజెక్టును ప్రభుత్వం మొండి వైఖరితో సిద్దాపూర్ లోనే ఏర్పాటు చేయాలని చూడడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదని విస్మయం వ్యక్తం చేశారు. పవిత్ర జహంగీర్ పీర్ దర్గా, శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం, ఎస్టీ గురుకుల పాఠశాల, వ్యవసాయ రైతులు, పాడి పరిశ్రమను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఏకో టౌన్షిప్ ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు..



# దొడ్డి కొమురయ్య 80వ వర్థంతి వేడుకలు

**బోడుప్పల్, జూలై 4 (జనంసాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతిని శనివారం మల్కాజిగిరి పురపాలక సంస్థ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్ బస్ డిపో ఎదురుగా ఘనంగా నిర్వహించారు. బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు బాపురాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో వక్తలు మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు, దోపిడీ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఆయన ఆశయాలు నేటికీ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని, రైతుల సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె. లక్ష్మి, బీకేఎంయూ మండల కార్యదర్శి మహాలక్ష్మి, అధ్యక్షుడు బి. ఐలయ్య, బీసీ సంఘం కార్యదర్శి నర్సమ్మ, భారత కమ్యూనిస్టు పార్టీ కౌన్సిల్ సభ్యులు రామతార, సరిత, అండాలు, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరిపై దాడి.. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- **నేరేడ్‌మెట్ పోలీసులకు జర్నలిస్టు సంఘాల ఫిర్యాదు.**
- **బాధితుడికి మద్దతుగా పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చిన నేతలు**



**మల్కాజిగిరి జులై 4 (జనంసాక్షి) :** ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన పత్రికా రంగంపై, విధి నిర్వహణలో ఉన్న విలేకరులపై దాడులకు పాల్పడటం దుర్మార్గమని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జర్నలిస్టు సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ సీనియర్ విలేకరిపై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ శనివారం జర్నలిస్టు సంఘాల నాయకులు నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఒక వాగ్వాదం మనసులో పెట్టుకుని, జెజె.నగర్‌కు చెందిన రాజేష్ అనే వ్యక్తి సీనియర్ విలేకరిని అడ్డగించాడు. విచక్షణారహితంగా దాడి చేయడమే కాకుండా, కుటుంబ సభ్యులను సైతం చంపేస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో భయాందోళనకు గురైన బాధిత విలేకరి పోలీసులను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ జర్నలిస్టు సంఘాల నాయకులు భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని బాధితుడికి సంఘీభావం ప్రకటించారు. విలేకరిపై దాడికి పాల్పడిన నిందితుడు రాజేష్‌పై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఇన్‌స్పెక్టర్ వెంకటయ్యను జర్నలిస్టు నాయకులు కోరారు. ఒకప్పుడు చైతన్య రాజకీయాలకు నిలయంగా ఉన్న మల్కాజిగిరిలో నేడు పాత్రికేయులపై దాడులు చోటుచేసుకోవడం ఆందోళనకరం. పత్రికా స్వేచ్ఛను అణగదొక్కే ప్రయత్నాలను ప్రభుత్వం, పోలీసులు ఉపేక్షించకూడదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, నిష్పక్షపాత విచారణ జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత విలేకరితో పాటు మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, జార్జ్ విల్సన్, ప్రధాన కార్యదర్శి గిరి గౌడ్, విశాల్ యాదవ్, సీనియర్ పాత్రికేయులు బాలాజీ గౌడ్, సంగమేష్, రవి యాదవ్, లక్ష్మారెడ్డి, మనోహర్, మహేష్ గౌడ్, పవన్, మహేందర్, నాగరాజు, వినోద్, గంగాధర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి, మణికొండలో రూ.2.95 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**రాజేంద్రనగర్,జూలై4(జనంసాక్షి)** నార్సింగి, మణికొండ పరిధిలో రూ.2.95 కోట్ల వ్యయంతో నిర్మించిన రెండు కమ్యూనిటీ హాళ్లు, ఒక అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. నార్సింగి వార్డు-124లో రూ.2 కోట్లతో కమ్యూనిటీ హాల్, మణికొండ వార్డు-127లోని నెమలి నగర్‌లో రూ.65 లక్షలతో కమ్యూనిటీ హాల్, రూ.30 లక్షలతో అంగన్వాడీ భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో నార్సింగి డిసీ లక్ష్మారెడ్డి, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గుడిమల్కాపూర్ నర్సింగ్ ఏఎంసి చైర్మన్లు తలారి మల్లేష్ ముదిరాజ్ కోట వేణు గౌడ్, పిసిసి ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, నార్సింగ్ మాజీ సర్పంచ్ క్యాతం పసన్న అశోక్ యాదవ్ గండిపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖ్యాతం అశోక్ యాదవ్, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు ప్రవళిక కిరణ్, ఉషారాణి పత్తి శ్రీకాంత్ పత్తి ప్రవీణ్, రామకృష్ణారెడ్డి, నేతలు వినోద్ డి. ప్రవీణ్ కుమార్, ఏర్పుల కుమార్ పాల్గొన్నారు.

# ఇంటి దొంగతనం కేసును ఛేదించిన షాద్‌నగర్ పోలీసులు

## ప్రధాన నిందితుడు అరెస్ట్ -14 తులాల బంగారం, ఐఫోన్ స్వాధీనం



**ఫరూఖ్ నగర్ :** షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మొహమ్మద్ సోహెల్ ఖురేషి (26)ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి సుమారు 14 తులాల బంగారు ఆభరణాలుతో పాటు ఒక ఐఫోన్ 17 అయిర్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు ఇమ్రాన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 23వ తేదీన బాధితుడు యెన్నం వీరేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్ 517/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, సాంకేతిక ఆధారాలు మరియు ప్రత్యేక నిఘా ద్వారా నిందితుడిని గుర్తించారు. విచారణలో దొంగిలించిన సొత్తును ఇద్దరు నిందితులు పంచుకున్నట్లు, తన వాటాలో వచ్చిన రెండు బంగారు ఉంగరాలను విక్రయించి వచ్చిన డబ్బులో రూ.76 వేలతో హైదరాబాద్ కోటి జగదీష్ మార్కెట్‌లో ఐఫోన్ 17 అయిర్ కొనుగోలు చేసినట్లు నిందితుడు అంగీకరించాడు. జూలై 4న బంగారు ఆభరణాలను విక్రయించేందుకు వెళ్తుండగా షాద్‌నగర్ క్రైమ్ టీం, సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచగా కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. నిందితుడి వద్ద నుంచి ఒక బంగారు గొలుసు, మూడు బంగారు నెక్లెస్‌లు, ఐదు జతల బంగారు చెవిపోగులు మరియు ఒక ఐఫోన్ 17 అయిర్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన ఎస్ఐలు ఆర్. శ్రీకాంత్ నాయక్, శివరెడ్డి, షాద్‌నగర్ క్రైమ్ టీం సిబ్బంది, సీసీఎస్ ఫ్యూచర్ సిటీ పోలీసు సిబ్బందిని షాద్‌నగర్ డీసీపీ శ్రీమతి శిరీష రాఘవేంద్ర అభినందించారు. వారి సేవలను గుర్తించి తగిన రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

# వీబీజీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలి

**ఫరూఖ్ నగర్ జనంసాక్షి :** వీబిజీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షాద్ నగర్ డివిజన్ కన్వీనర్ శ్రీను నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఫరూక్నగర్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చించోడు గ్రామ సర్పంచ్ ఆర్ శ్రీనివాస్‌ను కలసి విన్నవించారు ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ చట్టంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన వీబీజీ రామ్ జీ 2026 చట్టాన్ని రద్దుచేసి మహత్మా గాంధీ పేరుతో ఉన్న 2005 చట్టాన్ని కొనసాగించాలని ఫరూక్నగర్ మండలంలోని గ్రామ పంచాయతీలో తీర్మానాలు చేసి విజ్జి రాంజీ పథకాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించా లని ఆయన సర్పంచ్కు సూచించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎర్రజెండా పోరాటం వలన వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం కోసం కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటికే అనేక మార్పులు చేసిందన్నారు. బడ్జెట్ లో నిధులు తగ్గించిందన్నారు. రెండు ఫోటోలు తీసే విధానం తెచ్చిందన్నారు. వీబీ జీ రాం జీ 2026 చట్టం పేదల పొట్టకొట్టే కార్పొరేట్ శక్తుల బొజ్జ నింపే విధంగా ఉందని ఆరోపించారు. 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పోరాటాలకు తల ఒగ్గి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005లో అమల్లోకి తెచ్చినదని, దీని ద్వారా వలసలుతగ్గాయని, గ్రామ యువతకు ఉపాధి దొరికిందని, పని కల్పించకుంటే కోర్టు ద్వారా నష్టపరిహారం అందించే అవకాశం ఉండేదని, గ్రామీణ ఉపాధి కూలీలకు పని దొరికేదని, ప్రతి సంవత్సరం ఈ చట్టానికి నిధులు తగ్గిస్తూ ప్రస్తుతం చట్టాన్ని ఎత్తివేసే పరిస్థితి కేంద్ర ప్రభుత్వం తెచ్చిందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని విబిజి రాంజీ వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్ గార్ అజీవీక మిషన్ గ్రామీణ పేరుతో పథకం తీసుకొచ్చి 60 శాతం కేంద్ర నిధులు 40శాతం రాష్ట్ర నిధులు కొనసాగించాలని 1వ తేదీ నుండే అమలుకు పూనుకున్నదని, గతంలో 90 శాతం కేంద్రం 10 శాతం రాష్ట్రం ఇచ్చేదని, 10 శాతం ఇవ్వలేకనే రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పడేదని, ఇప్పుడు 40 శాతం ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఈ ఫలితంగా ఈ పథకాన్ని రద్దు చేసే ప్రమాదం ఉ న్నదని, కాబట్టి విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చట్టాలను మార్చడం మానుకోకపోతే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా రైతులను కూలీలను ఐక్యం చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల మండల సంఘం అధ్యక్షులు రత్నం వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గ్రామస్తులు చించోడుగ్రామ ఉప సర్పంచ్ రాజేందర్ రెడ్డి గ్రామస్తులు గోపాల్ యాదగిరి రాజు గిరిధర్ చిన్నఅంజయ్య సురేష్ వెంకటేష్ బాలరాజ్ ఆంజనేయులు వెంకటేష్ పూల రంగయ్య రఘువీర్ ఆర్ చంద్రయ్య నరేష్ మహేష్ శేఖర్ సంతునాయక్ రామచందర్ రాము ఉమా మహేష్ పాల్గొన్నారు.

# జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ ప్రారంభం

### విద్యార్థుల విజ్ఞాన వికాసానికి కంజర్ల విజయలక్ష్మి చేయూత




**పెద్దేముల్ జులై 4 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం మంబాపూర్(జడ్పిహెచ్ఎస్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పఠనాభిరుచిని పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కంజర్ల విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ భార్గవి శ్రీనివాస్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంజర్ల విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మోహన్ తరగతి గదిని గ్రంథాలయంగా తీర్చిదిద్దేందుకు, పుస్తకాల కొనుగోలుకు తనవంతుగా రూ.40 వేల మేర సహకారం అందించారు. ఉపాధ్యాయులు సుధాకర్ 5 వేలు, ఆనందం రూ.10 వేల చొప్పున విరాళం అందించగా, కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ తరఫున కూడా రూ.10 వేల విలువైన పుస్తకాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో బాలల మాసపత్రిక మొలక స్పెషల్ కరస్పాండెంట్ కేవిఎం వెంకట్ మాట్లాడుతూ పాఠశాల గ్రంథాలయానికి స్వామి వివేకానంద జీవిత చరిత్ర, స్ఫూర్తిదాయక పుస్తకాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కంజర్ల విజయలక్ష్మిని గ్రామ సర్పంచ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పావని, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, పెద్దముల లైబ్రరీ ఇన్‌చార్జి రఘు, పాఠశాల లైబ్రరీ ఇన్‌చార్జి మోహన్, ఉపాధ్యాయులు ఆనందం, సుధాకర్, విజయలక్ష్మి, అశోక్, నజియా, ఎం. నిర్మల, యు. నిర్మల, సల్మా అంజుమ్, ఆనంద్, ఆంజనేయులు, సంగీత, మమత, యాదమ్మ, శేఖర్, స్వరూప, పీడీ కృష్ణయ్యతో పాటు విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రంథాలయం విద్యార్థుల్లో పఠనాభిరుచిని పెంపొందించడంతో పాటు విజ్ఞాన వికాసానికి ఎంతో దోహదపడుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యలో రాణిస్తున్న అక్కాచెల్లెళ్లకు హోప్ ఫౌండేషన్ ఆర్థిక చేయూత




**శేరిలింగంపల్లి, జూలై 04 (జనంసాక్షి) :** నిరుపేద కుటుంబానికి చెందినప్పటికీ విద్యలో ఉన్నతంగా రాణిస్తున్న ఇద్దరు అక్కాచెల్లెళ్లకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హోప్ ఫౌండేషన్ శనివారం ఆర్థిక చేయూతనందించింది. చందానగర్ ప్రాంతానికి చెందిన ఆరవ తరగతి విద్యార్థిని హర్షిణి, రిత్విక కుటుంబం ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నది. అయితే ఆడపిల్లలేరువురు కూకట్పల్లి పరిధిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యనభ్యసిస్తుండడంతోపాటు చదువులో బాగా రాణిస్తూ ఫీజు కట్టలేని స్థితిని తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్ ఇద్దరు అమ్మాయిలను కుటుంబంతో సహా లయన్స్ క్లబ్ హోప్ ఫౌండేషన్ కార్యాలయానికి పిలిపించి 40 వేల రూపాయల నగదును అందించడం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్య, ప్రతిభ ఏ ఒక్కరి సొంతం కాదని, అయితే విద్యలో రాణిస్తున్న చిన్నారులకు హార్దికలేమి అడ్డంకిగా మారకూడదని తాను ఎప్పుడు గట్టిగా భావిస్తుంటానని, ఇందులో భాగంగానే నిరుపేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సహాయ కార్యక్రమాలను కొనసాగిస్తుంటామని తెలిపారు. చిన్నారులు ఇరువురు మరింత ప్రతిభతో విద్యలో రాణించి అత్యున్నత స్థానాలను చేరుకోవాలని, తద్వారా జీవితంలో స్థిరపడి మరికొందరు నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తే చాలని కొండా విజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు వడ్ల విష్ణుమూర్తి, మారం ప్రసాద్, ఇతర ప్రతినిధులు, చిన్నారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

### మండల విద్యాధికారి అశోక్



**మర్పల్లి జులై 04 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి అశోక్ అన్నారు. శనివారం మండలం పరిధిలోని పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యలు అందరూ సమయ పాలన పాటించాలని, ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల అడ్మిషన్లు అత్యధికంగా జరిగే విధంగా చూడాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందిస్తేనే ప్రజలకు ప్రభుత్వ పాఠశాల ల పైన నమ్మకం కలుగుతది, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్య లను కూడ పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.

## చురుకుగా 'సర్' కార్యక్రమం డాక్టర్ అజిత్ సేనాపతి



**శేరిలింగంపల్లి, జూలై 04 (జనం సాక్షి):** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)-2026 కార్యక్రమం జవాబుదారీతనంతోపాటు చురుకుగా కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ సేనాపతి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం శేరిలింగంపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా దేశంలోని అక్రమ ఓటర్లను నియంత్రించడంతోపాటు ఓటింగ్ విధానంలో పారదర్శకత, నిజాయితీ కొనసాగుతాయని అన్నారు. భారతదేశంలో గత పాలకుల హయాంలో ప్రమాదకరమైన వలసదారుల దాడి పెరిగిందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతోపాటు అనేక సందర్భాలలో దేశంలో ఉగ్రదాడులకు ఆస్కారం లభించిందని ఆరోపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అన్ని సర్కిల్ లు, వార్డుల పరిధిలో బూతులు వాళ్ళ అధికారులు, ఆయా సర్కిళ్ళ ఈఆర్వోల పర్యవేక్షణలో సర్ కార్యక్రమం నిర్దిష్ట విధానాల్లో చురుకుగా సాగుతోందని, అక్రమ ఓటర్లను వేరువేయడమే ప్రస్తుత లక్ష్యమని అజిత్ సేనాని స్పష్టం చేశారు. భారతదేశం ప్రస్తుతం ప్రపంచ అగ్రరాజ్యాలలో ఒకటిగా బాసిల్లుతుంది అని అంటే అది భారత ప్రధాని, విశ్వగురు నరేంద్ర మోడీ చలవేనని అన్నారు. భారతీయ జనతాపార్టీ పరిపాలనలోనే తెలంగాణ రాష్ట్రం, శేరిలింగంపల్లి నియోజకవర్గం నిర్మాణాత్మకతతో ముందుకు సాగుతుందని అజిత్ అభిప్రాయపడ్డారు. రాజకీయ చైతన్యం, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధిని సాధించాలంటే రానున్న జిహెచ్ఎంసి, సార్వత్రిక ఎన్నికలలో తప్పకుండా భారతీయ జనతా పార్టీని ఓట్లతో ఆశీర్వదించి ప్రభుత్వ ఏర్పాటు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు సుపరిపాలన అందాలంటే... స్వేచ్ఛతో కూడిన అభివృద్ధి జరగాలంటే... ప్రతి తెలంగాణబిడ్డ అవకాశవాద పార్టీలను పక్కనపెట్టి కాషాయపు జెండాను చేతబూని భారతీయ జనతా పార్టీ గెలుపు కోసం అలుపెరుగని పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని పరిశీలించిన మాజీ కార్పొరేటర్ శాంతి



**అల్వాల్, జూలై 4 (జనంసాక్షి):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా కొనసాగుతున్న ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాంనగర్, గోల్నాక, స్టేషన్ బస్తీ, జే.జే.నగర్ ప్రాంతాల్లో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో కలిసి పర్యటిస్తూ ఇంటింటికీ జరుగుతున్న ఫారాల పంపిణీ తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రతి అర్హ ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని బీఎల్ఏలకు సూచించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, చేర్పులు, వివరాల సవరణ వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలని కోరారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి, ప్రజలు కూడా ఫారాలను సక్రమంగా నింపి సకాలంలో అందజేసి ఓటరు జాబితా రూపకల్పనలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఈనెల 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం

### జిల్లావ్యాప్తంగా జెండా ఆవిష్కరణలకు పిలుపు : జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాదిగ



**తాండూరు, జూలై 4(జనంసాక్షి) :** ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 7 వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం తాండూరులో మండల ఇంచార్జి గోడంగంటి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు జింగుర్తి నర్సింలు మాదిగ మాట్లాడారు. తాండూరు నియోజకవర్గం లోని ప్రతి మండలం, ప్రతి గ్రామంలో జులై 7న ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగురవేయాలని వారు నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. 32 ఏళ్లుగా అవిశ్రాంతంగా పోరాడి సాధించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలను మాదిగ విద్యార్థులందరూ అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ, యాలాల్ మండల అధ్యక్షుడు మెట్లి సూర్య ప్రకాష్ మాదిగ, నాయకులు అనిల్ మాదిగ, సురేష్ మాదిగ, మహేందర్ మాదిగ, ఆనంద్ మాదిగ, వెంకటప్ప మాదిగ, సిద్ధూ, శ్రీకాంత్ మాదిగ, మహేందర్ మాదిగ, శివ కుమార్ మాదిగ, సురేష్ పాల్గొన్నారు.

### తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట

## తొలి అమరుడు దొడ్డి కొమరయ్యకు పలువురి నేతల ఘన నివాళులు



హయత్ నగర్, జూలై 4 (జనం సాక్షి) :
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఎల్బీ నగర్ చౌరస్తాలో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేష్ కురుమ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి పలువురు నేతలు హాజరై, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనను, దొరల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరించి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు. నిజాం పాలనలో భూస్వాముల దౌర్జన్యాలు, వెట్టి చాకిరి, అన్యాయాలకు వ్యతిరేకంగా రైతాంగాన్ని సంఘటితం చేసి పోరాట బాటలో నడిపించిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఆయన త్యాగం తెలంగాణ రైతాంగ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి, సాయుధ పోరాటానికి నాంది పలికిందన్నారు. 1946 జూలై 4న అప్పటి వరంగల్ జిల్లా కడవెండి గ్రామంలో (ప్రస్తుతం జనగామ జిల్లా) నిజాం పాలనకు అనుకూలంగా ఉన్న భూస్వాముల అనుచరుల కాల్పుల్లో దొడ్డి కొమురయ్య అమరుడయ్యారని గుర్తు చేశారు. ఆయన మరణం అనంతరం తెలంగాణ రైతాంగ ఉద్యమం మరింత ఉద్ధృతమై వేలాది మంది రైతులు, కూలీలు ఉద్యమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజల హక్కుల సాధన కోసం దొడ్డి కొమురయ్య చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, రైతుల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కోసం ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ బోర్డు సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, సామ రంగారెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, కొప్పుల విఠల్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, జక్కిడి మల్లారెడ్డి, ఆది కృష్ణయ్య, పోచబోయిన సురేష్ యాదవ్ తో పాటు కురుమ యువ చైతన్య సమితి నాయకులు, సభ్యులు, కుల బంధువులు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మండల కుమ్మర సంఘం అధ్యక్షుడిగా కుమ్మర వెంకటేశం



**శంకర్ పల్లి, జూలై 4 (జనం సాక్షి) :** శంకర్పల్లి మున్సిపల్‌లోని మల్లికార్జున ఫంక్షన్ హాల్లో మండల కుమ్మర కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు.మండల కుమ్మర సంఘం అధ్యక్షుడిగా శంకర్పల్లి మున్సిపల్ కు చెందిన పత్తేపురం కుమ్మర వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్న సంఘ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా కుమ్మర సంఘం అభివృద్ధికి మరింత కృషి చేస్తానని మరియు కుమ్మర కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా సాయికుమార్, ఉపాధ్యక్షులుగా పాండు, బాలరాజ్,లక్ష్మణ్, కోశాధికారిగా పాండు, ప్రచార కార్యదర్శులుగా రాజు, వాసు, కార్యదర్శులుగా ఆంజనేయులు, పరమేష్,ముత్యాలు, గౌరవాధ్యక్షులుగా నారాయణ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.మండల కుమ్మర సంఘం యూత్ అధ్యక్షుడిగా వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా రాజు ఎంపికయ్యారు,ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కుమార్, వెంకటేష్, రఘు, వెంకటేశం, మహేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి

*దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం*

- **మున్సిపల్ చైర్ పర్సన్ సమతా వెంకట్ రెడ్డి**



**చేవెళ్ల, జూలై 04 (జనంసాక్షి) :** దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కొనసాగిందని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి వేడుకలను చేవెళ్లలో కురుమ సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్లలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, కురుమ సంఘం అధ్యక్షులు కసిరే వెంకటేష్, కురుమ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై అన్యాయానికి వ్యతిరేకంగా సాగిన వీరపోరాటానికి దొడ్డి కొమురయ్య అమరత్వమే తొలి బీజం పడిందని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం సాగిందని గుర్తుచేశారు. కొమురయ్య త్యాగం ఎప్పటికీ మర్చిపోలేనిదని, ఆయన చూపిన బాటలో నడుస్తూ నిరుపేదల, బహుజనుల అభ్యున్నతికి అందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని, సమాజంలో వెనుకబడిన వర్గాలకు మున్సిపాలిటీ తరపున ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. కురుమ సంఘం అధ్యక్షులు కసిరే వెంకటేష్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజల విముక్తి కోసం, భూమి కోసం, భుక్తి కోసం సాగిన సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం వెలకట్టలేనిదని కురుమ సంఘం అధ్యక్షులు కొనియాడారు. నాడు దొరల అరాచకాలకు ఎదురొడ్డి నిలిచి, పోరాట రణభేరిలో ప్రాణాలర్పించిన కొమురయ్య ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బహుజనుల హక్కుల కోసం పోరాడిన కొమురయ్య వీరత్వాన్ని భావితరాలకు చాటిచెప్పేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కురుమల సంక్షేమానికి మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు బండారి శైలజాఆగి రెడ్డి, మద్దెల శ్రీనివాస్, దావల్గారి గోపాల్ రెడ్డి, తాళ్లపల్లి నర్సింహులు, కృష్ణ నాయక్, టేకులపల్లి శ్రీనివాస్, చేవెళ్ల మండల కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బొంరాస్ పేట జడ్పిహెచ్ఎస్‌లో సురక్ష మిత్ర కార్యక్రమం

**బొంరాస్‌పేట, జులై 4 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సురక్ష మిత్ర కార్యక్రమంపై ఎస్సై బాల వెంకటరమణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికల, మహిళల రక్షణ కొరకు ఉపాధ్యాయులతో చేత నూతన కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులుగా బాకారం మల్లయ్య,అనిల్ కుమార్, భవాని,స్రవంతి,షాయోభా ఉన్నారు.అనంతరం ఎస్సై బాల వెంకటరమణ మాట్లాడుతూ సమాజంలో మహిళలు బాలికలు చిన్నారులపై జరిగే నేరాలను అరికట్టేందుకు పోలీసులతో సమన్వయంగా పనిచేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సురక్షమిత్ర వాలంటీర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మూడుచింతలపల్లి మున్సిపాలిటీకి నూతన కార్యాలయం ఏర్పాటుపై స్థల పరిశీలన చేసిన చైర్మన్ జాం రవి

**శామీర్ పేట్, జులై 04(జనం సాక్షి) :** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలాన్ని శనివారం రోజు ఎంఆర్ఓ కార్యాలయం సమీపంలో సంబంధిత అధికారుల తో కలిసి చైర్మన్ జాం రవి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జాము రవి, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, ఎంఆర్ఓ మహమ్మద్ గులాం ఇద్రీస్, కౌన్సిలర్ నీరజ్, డీఈఈ స్ఫూర్తి, తదితరులు పాల్గొన్నారు. నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా అవసరమైన అంశాలపై అధికారులు చర్చించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని కార్యాలయ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు అభిప్రాయ పడ్డారు. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు చైర్మన్ జాము రవి తెలిపారు.



### వీరన్న వాగు పైనుండి కారు బోల్తా.. వంతెన నిర్మాణం జరిగిన అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

**మర్పల్లి జూలై 04 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా సిరిపురం గ్రామ సమీపంలో ఉన్న వీరన్న వాగు వంతెన వద్ద శనివారం ఉదయం ఓ కారు బోల్తా పడింది. కారులో ఉన్నవారికి స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వంతెనకు రక్షణ గోడలు లేకపోవడం, రోడ్డు దుస్థితి, హెచ్చరిక బోర్డుల కొరతే ప్రమాదానికి కారణమని స్థానికులు ఆరోపించారు. వెంటనే రైలింగ్స్ నిర్మించి, రోడ్డు మరమ్మతులు, లైటింగ్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలంలో కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై నుంచి నీరు ప్రవహించి మర్పల్లి మోమిన్ పెట్ కు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. గ్రామస్తులు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు ప్రారంభం కాకముందే వంతెన నిర్మాణ పనులను ప్రారంభించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## చేవెళ్లలో ఘనంగా స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలు



**చేవెళ్ల, జూలై 04 (జనంసాక్షి):** స్వామి వివేకాందను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అనంత్ రెడ్డి, బీజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ మాల్గారి వైభవడ్డి తెలిపారు. శనివారం స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న స్వామి వివేకాంద విగ్రహానికి అన్ని పార్టీల నాయకులు ఘనంగా నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ సనాత ధర్మ బౌన్నత్వాన్ని ప్రపంచానికి చాటిన తన సందేవాలా ద్వారా భారత జాతీని జాగృతం చేసిన బుషి అని చెప్పారు. స్వామి వివేకానంద చూపించిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు బండారి శైలజా అగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, కృష్ణనాయక్, తాళ్ళపల్లి నర్సింలు, నాయకులు దామోదర్ రెడ్డి, జంగయ్య, టేకులపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మధుకర్ రెడ్డి, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, కొణిజేటి రోశయ్య



**నిజాంపేట్ జులై 4( జనం సాక్షి) :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బహుముఖ పద్మశాలీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొనిజేటి రోశయ్య జయంతి పురస్కరించుకొని శనివారం ప్రగతినగర్ వాసవి సేవక్ ఫౌండర్ చైర్మన్ అల్లాడి మహేష్ గుప్తా ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి హాజరై కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవక్ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అనాధ కుటుంబానికి కొండంత అండ.. ఆసరాగా కుట్టుమిషన్ అందజేత

**యూత్ ఫర్ సేవా,తెలంగాణ విద్యావంతుల వేదిక ఔదార్యం**

**బొంరాస్ పేట, జులై 4 (జనం సాక్షి):** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన భర్తను కోల్పోయి ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్న శిరీష రాజు గౌడ్ కు చెందిన అనాథ కుటుంబానికి యూత్ ఫర్ సేవా సంస్థ సౌజన్యంతో, తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో రూ.18,000 విలువ చేసే కుట్టు మిషన్‌ను శనివారం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలోని నిరుపేద కుటుంబాలకు సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకారం చంద్రశేఖర్, జిల్లా కన్వీనర్ గౌరారం గోపాల్, లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్,వివోఏ చరిత,మాజీ సర్పంచ్ కాశప్ప మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పూడికతీత పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష కృష్ణారెడ్డి



**శామీర్ పేట్, జులై 4(జనం సాక్షి) :** అలియాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న డ్రైనేజీ పూడికతీత పనులను కమీషనర్ వెంకట్ రెడ్డి తో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీలలో పూడికను పూర్తిస్థాయిలో తొలగించి, పనులను వేగవంతంగా పూర్తి చేయ్యాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కంతం శిరీష కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి , శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అలియాబాద్ పురపాలక సంఘం ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యాభివృద్ధి మరియు సామాజిక సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సహకారంతో పట్టణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అధికారులు తెలిపారు.



# తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం, ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెట్టిచాకిరీ, సామాజిక దోపిడీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన దొడ్డి కొమురయ్య తెలంగాణ ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.తెలంగాణ చరిత్రలో రైతాంగ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుందని, మహనీయుల ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.హరిసింగ్,జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్,బీసీ వెల్ఫేర్ అధికారి, విశాల్ ఉప్పల రమేష్,కంచకట్ల శ్రీనివాస్, మన్యం యాదగిరి, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ నుంచి ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, ఏపీఎంలతో జిల్లా కలెక్టర్ వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లోని ముఖ్య అంశాలను అధికారులకు వివరించారు.ఈ వానాకాలంలో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున, రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.వ్యవసాయం, త్రాగునీరు, విద్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అంశాల్లో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు.వీబీజీ రాంజీ పథకం కింద ఉపాధి హామీ పని దినాలను 125 రోజులకు పెంచినట్లు తెలిపారు.పెంచిన పనిదినాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పాఠశాలల్లో టాయిలెట్ల నిర్వహణ, ఇంకుడు గుంటల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పొదుపు సంఘాల రుణాల బకాయిలను సకాలంలో వసూలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బి.హరి సింగ్, డీఆర్డీఓ పీడీ సన్యాసయ్య, జడ్పీ సీఈవో శిరీష, డిపిఓ యాదగిరి, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, డీఈఓ అశోక్, డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష, అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సమాచారాన్ని సకాలంలో అందించాలి

## బోడుప్పల్ ఉప కమిషనర్‌కు బీజేపీ నేతల వినతిపత్రం

**బోడుప్పల్, జూలై 4 (జనంసాక్షి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు సకాలంలో అందించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు శనివారం బోడుప్పల్ సర్కిల్ ఉప కమిషనర్ శైలజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణకు సంబంధించిన వివరాలు డివిజన్ స్థాయి పార్టీ బాధ్యులకు సకాలంలో అందడం లేదని తెలిపారు. దీంతో ప్రజలకు సరైన సమాచారం చేరవేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన అన్ని వివరాలను పారదర్శకంగా, సకాలంలో అందించాలని ఉప కమిషనర్‌ను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఉప కమిషనర్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ



కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చెంగిచెర్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బజారు కిరణ్ గౌడ్, బోడుప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు బానుకుంట వేణుగోపాల్, దొంతి నవీన్ కుమార్, డివిజన్ ఉపాధ్యక్షుడు పి. ప్రేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా ఫౌండేషన్ డే వేడుకలు

**బోడుప్పల్, జూలై 4 (జనంసాక్షి):** ఆర్కా గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఫౌండేషన్ డే సందర్భంగా నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా, విద్యార్థి పాలక మండలి పట్టాభిషేక మహోత్సవం (ఇన్వెస్టిచర్ సెరిమనీ) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడ్మినిస్ట్రేషన్ విభాగానికి చెందిన లెఫ్టినెంట్ కల్నల్ శ్రీ టోకివి విద్యార్థులకు బ్యాడ్జీలు ప్రదానం చేసి, బాధ్యతలను స్వీకరింపజేశారు. పాఠశాల హెడ్ బాయ్ ఆర్నవ్ సోనీ, హెడ్ గర్ల్ అక్షిత తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పాఠశాల అభివృద్ధి, క్రమశిక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.




పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మాగంటి సరస్వతి మాట్లాడుతూ, “నాయకత్వం అంటే అధికారం కాదు.. బాధ్యత. క్రమశిక్షణ, ఆదర్శప్రాయమైన ప్రవర్తనతో ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలి” అని విద్యార్థులకు సూచించారు. ముఖ్య అతిథి లెఫ్టినెంట్ కల్నల్ టోకివి మాట్లాడుతూ, క్రమశిక్షణతో కూడిన జీవితం ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని, కష్టపడి చదివి భావి భారత పౌరులుగా ఎదగాలని, రేపటి నాయకులు మీరేనని విద్యార్థులను ఉత్సాహపరిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ పన్నూరు ప్రభాకర్ తన ప్రసంగంలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనలు పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమ విజయవంతానికి కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు విశేషంగా కృషి చేశారు.



# టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తన్నీరు శ్రీనివాస్

**నిజాంపేట్, జూలై 04 :( జనం సాక్షి)**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టిడబ్ల్యూజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ కు చెందిన తన్నీరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నగరంలోని అంబర్ పేటలోని అలీ కేఫ్ చౌరస్తాలోని పద్మావతి డీపీ రెడ్డి హాల్ (కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్) లో జరిగిన టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశానికి ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్లు, మాజీ ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఫెడరేషన్ పరిస్థితి- పరిణామాలపై చర్చించారు. అదే విధంగా జిల్లా కోర్టు, హైకోర్టులలో నడుస్తున్న కేసుల వివరాలు-వాటి పరిస్థితిపై విశ్లేషించారు. దీంతోపాటు జిల్లాలలో సభ్యత్వ నమోదు, జిల్లాల మహాసభల నిర్వహణపై చర్చించారు. జిల్లా మహాసభల అనంతరం రాష్ట్ర మహాసభలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. టిడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తన్నీరు శ్రీనివాసును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు.



**జర్నలిస్ట్ ప్రస్థానంలో అంచలంచలుగా ఎదిగిన తన్నీరు శ్రీనివాస్**

మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ కు చెందిన తన్నీరు శ్రీనివాస్ జర్నలిస్ట్ నాయకులుగా అంచలంచలుగా ఎదిగారు. ఫెడరేషన్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తన్నీరు శ్రీనివాసును రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా శాఖలు హర్షం వ్యక్తం చేశాయి. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు జర్నలిస్టులో ఆకాంక్షించారు. నిత్యం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పరితపించే శ్రీనివాస్ కు సముచిత స్థానం కల్పించారని అన్నారు. ఈ సందర్భంగా తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య, జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, నేషనల్, కౌన్సిల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మరింత చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

# సుంకిరెడ్డి-మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

- పేదలకు ఆరోగ్య సేవలను అందించడం మరువలేనిది
- తెలంగాణ రాష్ట్ర టాస్క్ సిఓఓ,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**తలకొండపల్లి జూన్ 04(జనంసాక్షి) :** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఐక్యత పౌండేషన్ ద్వారా ఉచిత కంటి వైద్య సేవలను అందించడం మరువలేనిదని రాష్ట్ర టాస్క్ సి ఓఓ,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకీ గార్డెన్ లో ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సుంకి రెడ్డి మెగా కంటి వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా హాజీరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఐక్యత ఆరోగ్య భరోసా"కార్యక్రమంలో భాగంగా గత రెండేళ్లుగా నియోజకవర్గంలోని మాడ్గుల,ఆమనగల్,వెల్దండ,కల్వకుర్తి మండలాల్లో మెగా ఉచిత కంటి వైద్య శిబిరాలను ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులైన శంకర నేత్రాలయ చెన్నై వారి సంయుక్త భాగస్వామ్యంలో విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.తలకొండపల్లి మండల కేంద్రంలో 5,వ శిబిరాన్ని ఏర్పాటు చేసి మండలం,పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.కంటి చూపు భగవంతుడు ప్రసాదించిన అమూల్యమైన వరమని,చిన్నచిన్న కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని,అందుకే ప్రతి ఒక్కరూ ముందస్తుగా కంటి పరీక్షలు చేయించుకుని ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు,ఉచిత కంటి అద్దాల పంపిణీతో పాటు,కంటి శుక్లాలు (క్యాటరాక్ట్) ఉన్న వారికి ఇక్కడే ఏర్పాటు చేసిన మొబైల్ సర్జికల్ యూనిట్‌లో పూర్తిగా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇప్పటి వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగు ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా 569 మంది నిరుపేద కుటుంబాలకు చెందన పేషేంట్లకు ఉచిత కంటి శుక్లాల శస్త్రచికిత్సలు,10 వేల మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు.ప్రజల ఆరోగ్యమే తమకు అత్యంత ప్రాధాన్యమని,భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తరించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా హాజీరైన నాయకులు మాట్లాడారు.గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ ప్రజా సేవను చేతల్లో చూపిస్తున్న నిజమైన నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అని కొనియాడారు.వందలాది మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు,వేలాది మందికి ఉచిత కంటి అద్దాలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.శిబిరానికి తలకొండపల్లి మండలం మరియు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.వైద్యుల బృందం పేషెంట్లను పరీక్షించి అవసరమైన వారికి ఉచిత అద్దాలు అందించగా,శస్త్రచికిత్స అవసరమైన వారిని ఉచిత ఆపరేషన్ కోసం నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ ఆస్పత్రి ఎన్నారై సభ్యులు నారాయణ రెడ్డి,తలకొండపల్లి ఎంపీడీవో సీతారామమ్మ,స్థానిక సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,చౌదర్ పల్లి సర్పంచ్ భారతమ్మ,ఖానాపూర్ సర్పంచ్ అనిత శ్రీనివాస్,అంతారం సర్పంచ్ జంగమ్మ బాలస్వామి,రాంపూర్ సర్పంచ్ నిర్మల శ్రీశైలం,గౌరీ పల్లి సర్పంచ్ కళ్యాణ్ నాయక్,ఉప సర్పంచ్ లు ఈశ్వర్ ముదిరాజ్,విజయ్ కుమార్ గుప్తా,రమేష్ యాదవ్,నరసింహ,రమేష్ నాయక్,గోపాల్ నాయక్,సీనియర్ నాయకులు అంజయ్య గుప్తా,మాజీ సర్పంచ్ లు వెంకట్రామ్ రెడ్డి,అనురాధ నరేందర్ గౌడ్,సీనియర్ నాయకులు డేవిడ్,శ్రీనివాస్ రెడ్డి,అనిల్,రవీంద్ర రెడ్డి,లతో పాటు వైద్యులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

## క్షేత్రస్థాయిలో పరిశీలించిన మేడ్చల్ నియోజకవర్గ బాధ్యులు రాగిడి లక్ష్మారెడ్డి





**బోడుప్పల్, జూలై 4 (జనంసాక్షి):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా నిర్వహించాలని బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ బాధ్యులు రాగిడి లక్ష్మారెడ్డి అధికారులను కోరారు. శనివారం మల్కాజిగిరి పురపాలక సంస్థ పరిధిలోని బోడుప్పల్ వలయంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పీర్జాదిగూడ, మేడిపల్లి, బోడుప్పల్, చెంగిచెర్ల విభాగాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన, మాజీ మేయర్లు జక్క వెంకట్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, విభాగ అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్ స్థాయి ప్రతినిధులతో కలిసి జరుగుతున్న ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రతి కేంద్రంలో దరఖాస్తుల పంపిణీ, స్వీకరణ, ఓటర్లకు అందుతున్న సహాయం, బూత్ స్థాయి ప్రతినిధుల పనితీరు, ప్రజల స్పందన వంటి అంశాలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు కేంద్రాల్లో నమోదు కావడం, చిరునామా మార్పులు, దూరవాణి సంఖ్యలు నమోదు కాకపోవడం, వృద్ధులు, మహిళలు, నిరక్షరాస్యులు దరఖాస్తులు నింపడంలో ఇబ్బందులు పడుతున్న విషయాలను బోడుప్పల్ ఉప కమిషనర్ శైలజ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి, అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. దీనిపై ఉప కమిషనర్ శైలజ స్పందిస్తూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపడతామని, ప్రతి అర్హ ఓటరికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ స్థాయి ప్రతినిధుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణను అత్యంత బాధ్యతగా తీసుకుని ప్రతి ఇంటికి చేరాలని, ఒక్క అర్హుడి ఓటు కూడా మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ దరఖాస్తులు నింపడంలో అవసరమైన సహాయాన్ని అందించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ప్రతి సమస్యను వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్‌రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్‌రెడ్డి, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు ప్రభు, కొత్త రవిగౌడ్, మీసాల కృష్ణ, ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి,కొత్తగూడెం చక్రపాణి గౌడ్, కాటేపల్లి రామచంద్రారెడ్డి, బండారం శ్రీధర్ గౌడ్, అలీం, ఘట్‌కేసర్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు




**కాప్రా, జులై4 (జనంసాక్షి) :** దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ మూకలను గడగడలాడించిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. అల్లూరి సీతారామ రాజు జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం హెచ్‌బీ కాలనీలో సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ , బీజేపీ హెచ్‌బీ కాలనీ డివిజన్ అధ్యక్షులు రామ్ ప్రదీప్ మునుగంటి హాజరై అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర పోరాటంలో అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ మూకలను గడగడలాడించిన దేశ స్వతంత్రం కోసం తన పాలనను అర్పించిన మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అన్న అన్నారు.అనంతరం పేద విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాజు సంఘం నాయకులు పెరిచర్ల కృష్ణంరాజు , రాజ్ గోపాల్ రాజు , వాసు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహోత్సవ వ్యక్తి దొడ్డి కొమురయ్య

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జూలై 4 (జనం సాక్షి) :** నిజాం నిరంకుశ పాలన కు,భూస్వాముల దౌర్జన్యాలకు వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడిన మహోత్సవ వ్యక్తి దొడ్డి కొమురయ్య అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.. దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ కూడలిలో ని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య మహోన్నత వ్యక్తి అని, విసునూరు దొరల నిరంకుశత్వాన్ని నిరసిస్తూ, వెట్టిచాకిరిని నిర్మూలనకై పోరాడి తెలంగాణ తొలి అమరుడు కొమురయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్ పన్నాల దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు హమాలీ శ్రీనివాస్, ఉస్మాన్, అల్లాడి కృష్ణ యాదవ్, ఎల్లేష్ యాదవ్, యాదగిరి, నర్సింగ్ రావు, శ్రీశైలం, బక్కయ్య, గట్టయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య త్యాగస్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి



**చేవెళ్ల, జూలై 04 (జనంసాక్షి)** దొడ్డి కొమురయ్య త్యాగస్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని బీజేపీ, బీజేవైఎం నాయకులు అత్తేల్లి అనంత్ రెడ్డి, వైభవ్ రెడ్డి అన్నారు. శనివారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా చేవెళ్లలో ఆయన చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఆయన ధైర్యసాహసాలు, త్యాగం నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని, అణగారిన వర్గాల కోసం చేసిన సేవ చిరస్మరణీయమని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాల వల్లే ప్రజాస్వామ్య విలువలు బలపడుతున్నాయని, కొమురయ్య ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో పెద్దోళ్ల దయాకర్, పత్తి సత్యనారాయణ, పీసరి శ్రీకాంత్ రెడ్డి, వడ్డే గణేష్, బండారి చంద్రశేఖర్ రెడ్డి, కరికే మాణిక్యం, జగదీశ్వర్ రెడ్డి, కురువ సంఘం నాయకులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డులో సామాజిక న్యాయం ఎక్కడ?

### జాజుల శ్రీనివాస్ గౌడ్

**ముషీరాబాద్, జూలై 4 (జనం సాక్షి):** తెలంగాణలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పిన సామాజిక న్యాయం, కులగణన హామీలకు రాష్ట్రంలో జరుగుతున్న నియామకాలకు పొంతన లేదని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. కులగణన తర్వాత ఎవరి వాటా వారికి దక్కాలన్న రాహుల్ గాంధీ మాటలు తెలంగాణలో అమలు కావడం లేదన్నారు. ఇటీవల ఏర్పాటు చేసిన యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డులో చైర్మన్‌తో పాటు అధిక శాతం పదవులను అగ్రకులాలకు కేటాయించి, బీసీలకు కేవలం ఇద్దరు సభ్యుల పదవులు మాత్రమే ఇవ్వడం సామాజిక న్యాయానికి విరుద్ధమని ఆరోపించారు. రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు, ప్రభుత్వ నియామకాలలోనూ బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించడం లేదని, సమాచార కమిషనర్ల నుంచి ఉన్నతాధికారుల పోస్టుల వరకు అగ్రకులాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలను నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం ఇదే విధానాన్ని కొనసాగిస్తే, గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఎదురైన పరిస్థితినే కాంగ్రెస్ కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పడాల దంపతుల ఆశయాలు ఆదర్శనీయం

### ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, జూలై 04 (జనంసాక్షి)** ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన పడాల వెంకటస్వామి, పడాల యాదమ్మ సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమేనని, వారి ఆశయాలను కొనసాగించడమే వారికి నిజమైన నివాళి అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం పడాల వెంకటస్వామి దశదినకర్మ, ఆయన సతీమణి పడాల యాదమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై నిబద్ధత, నిజాయితీ, సేవాభావంతో పడాల వెంకటస్వామి ప్రజానాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. జడ్పీటీసీ, ఎంపీపీగా పడాల యాదమ్మ కూడా ప్రజలకు విశేష సేవలందించి అందరి అభిమానాన్ని సంపాదించారని పేర్కొన్నారు. వారి జ్ఞాపకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఇద్దరి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, పిసరీ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు బండారి శైలజా ఆగి రెడ్డి, డావల్గారి గోపాల్ రెడ్డి, పైండ్ల మధుసూదన్ రెడ్డి, తాళ్లపల్లి నరసింహులు మద్దెల శ్రీనివాస్, క్రిష్ణా నాయక్, సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు మధుసూధన్ గుప్తా, టేకులపల్లి శ్రీనివాస్, మల్లా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బస్ భవన్‌లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



**ముషీరాబాద్, జులై 04 (జనం సాక్షి):** మాజీ ముఖ్యమంత్రి, దివంగత కొణిజేటి రోశయ్య 93వ జయంతి వేడుకలు టిజిఎస్ఆర్‌టిసి బస్ భవన్‌లో శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా టిజిఎస్ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. రాజశేఖర్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని శ్లాఘించారు. అత్యంత సుదీర్ఘకాలం ఆర్థిక మంత్రిగా పనిచేసి, ఎన్నో బడ్జెట్‌లను ప్రవేశపెట్టి రికార్డు సృష్టించారని, ఆయన ఆర్థిక క్రమశిక్షణ, పరిపాలనా దక్షత నేటి తరానికి ఆదర్శ మని కీర్తించారు. ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా ఆయన తీసుకున్న నిర్ణయాలు, ప్రజలకు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎఫ్ఏ ఒ సీఏవో విజయ పుష్ప , సీఎమ్ఈ జానీ రెడ్డి, సీసీఈ కవిత, పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొని రోశయ్య సేవలను స్మరించుకుంటూ అంజలి ఘటించారు.

# దేశంలోనే తొలి సోలార్ మోడల్ మండలంగా కొడంగల్

- సమష్టి సహకారంతో నెల రోజుల్లో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు పూర్తిచేయాలి
- టీజీ రెడ్కో వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, ఐఏఎస్



**కొడంగల్, జూలై 04 (జనం సాక్షి):** దేశంలోనే తొలి సోలార్ మోడల్ మండలంగా కొడంగల్‌ను తీర్చిదిద్దే ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, వెండర్లు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని టీజీ రెడ్కో వైస్ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.డి. ముషారఫ్ అలీ ఫరూఖీ, ఐఏఎస్ పిలుపునిచ్చారు. కొడంగల్ కాడా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి,కాడా స్పెషల్ ఆఫీసర్ వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్, టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శ్రీ నర్సిములు, టీజీ రెడ్కో జనరల్ మేనేజర్ శ్రీ జి.ఎస్.వి. ప్రసాద్, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, పంచాయతీరాజ్, డిస్కం, టీజీ రెడ్కో అధికారులు, వెండర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముషారఫ్ అలీ ఫరూఖీ, ఐఏఎస్ మాట్లాడుతూ, ప్రస్తుతం దేశంలో మోడల్ సోలార్ విలేజ్‌లు మాత్రమే అమలులో ఉన్నాయని, ఒక సంపూర్ణ మండలాన్ని సోలార్ మోడల్ మండలంగా అభివృద్ధి చేసే కార్యక్రమం దేశంలోనే తొలిసారిగా కొడంగల్‌లో అమలవుతుండటం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతమైతే కొడంగల్ దేశవ్యాప్తంగా ఆదర్శ మండలంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కొడంగల్ మండలంలో గృహజ్యోతి పథకం కింద ఉన్న 5,186 విద్యుత్ సర్వీసులకు రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. వీటిలో 2,418 సర్వీసులు సాంకేతికంగా అనుకూలంగా గుర్తించగా, ఇప్పటికే సుమారు 2,000 సోలార్ వ్యవస్థల ఏర్పాటు పూర్తయిందని, మిగిలిన పనులను కూడా రాబోయే నెల రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులను మి/స్ క్లారో ఎనర్జీ లిమిటెడ్, మి/స హిందుస్తాన్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థలు చేపడుతున్నాయని తెలిపారు.

సోలార్ మోడల్ మండలం లక్ష్యాన్ని నిర్ణీత గడువులోగా సాధించాలంటే సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధుల సహకారం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడం, అర్హులైన లబ్ధిదారులను ప్రోత్సహించడం, స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించడం ద్వారా కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయవచ్చని అన్నారు. సమీక్ష సమావేశంలో పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో జరుగుతున్న పనుల వివరాలు, లబ్ధిదారుల జాబితా తమకు అందుబాటులో లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన టీజీ రెడ్కో వైస్ చైర్మన్ ఒ మేనేజింగ్ డైరెక్టర్ వెంటనే టీజీ రెడ్కో అధికారులు, సంబంధిత వెండర్లకు ఆదేశాలు జారీ చేస్తూ, ప్రతి గ్రామానికి సంబంధించిన లబ్ధిదారుల జాబితాను కాడా అధికారుల ద్వారా ఆయా సర్పంచులకు అందజేయాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులతో పంచుకోవాలని సూచించారు. అదేవిధంగా వెండర్లు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా మౌంటింగ్ స్ట్రక్చర్లకు సరైన గ్రౌటింగ్, సమర్థవంతమైన ఎర్తింగ్, లైట్నింగ్ ప్రొటెక్షన్, నీడలేని ప్రదేశాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. టీజీఎస్పీడీసీఎల్ అధికారులు నెట్ మీటర్ల ఏర్పాటు, గ్రిడ్ సింక్రొనైజేషన్ ప్రక్రియలను వేగవంతం చేసి లబ్ధిదారులు త్వరితగతిన సోలార్ విద్యుత్ ప్రయోజనాలు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం శ్రీ ఎం.డి. ముషారఫ్ అలీ ఫరూఖీ, ఐఏఎస్, జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారులు ఇప్పటికే ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన పనులను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేసి, కొడంగల్‌ను దేశంలోనే తొలి సోలార్ మోడల్ మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, కాడా స్పెషల్ ఆఫీసర్ వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్,వైస్ చైర్మన్ శంకర్ నాయక్, టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ నర్సిములు, టీజీ రెడ్కో జనరల్ మేనేజర్ జి.ఎస్.వి. ప్రసాద్, టీజీ రెడ్కో అధికారులు, రెవెన్యూ, పంచాయతీరాజ్, డిస్కం అధికారులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వెండర్లు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుతాం

### సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కాప్రా, జూలై 4 (జనం సాక్షి) :** దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడుతామని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పేర్కొన్నారు. కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలేసి ఘన నివాళులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం పాలనలో భూస్వాముల దౌర్జన్యాలు, వెట్టిచాకిరి, అక్రమ వసూళ్లు, సామాన్య ప్రజలపై జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉద్యమాలు నిర్వహించాయని తెలిపారు. విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి, ఆయన తల్లి జానకమ్మ సాగించిన దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కడవెండి గ్రామంలో నిర్వహించిన ర్యాలీపై విసునూరు రామచంద్రారెడ్డి ప్రవేట్ సైన్యం, రజాకార్లు జరిపిన కాల్పుల్లో 1946 జూలై 4న కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అమరుడయ్యారని పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ రైతాంగ పోరాటాన్ని మరింత ఉధృతం చేసి వేలాది మంది రైతులు, కూలీలను ఉద్యమంలోకి తీసుకువచ్చిందన్నారు. ఆయన త్యాగం ప్రజా విముక్తి కోసం పోరాడే ప్రతి ఒక్కరికీ శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని, నేటి పాలకులు ప్రజల హక్కులను కాలరాస్తున్న నేపథ్యంలో దొడ్డి కొమరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని అన్నారు. దొడ్డి కొమరయ్య మరణం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందన్నారు. ఆయన అమరత్వం అనంతరం అప్పటి హైదరాబాద్ రాష్ట్రవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో భూస్వామ్య వ్యవస్థకు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. దొడ్డి కొమరయ్య చూపిన త్యాగం, ధైర్యసాహసాలు నేటి యువతకు ఆదర్శమని, సామాజిక న్యాయం, సమానత్వం, లౌకిక ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం యువత పోరాట స్ఫూర్తితో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, పేద ప్రజల హక్కుల కోసం కమ్యూనిస్టు ఉద్యమం నిరంతరం పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జి .దామోదర్ రెడ్డి, నాయకులు అనిల్ కుమార్, ఏసురత్నం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.సత్యప్రసాద్, కే .ధర్మేంద్ర , సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు లక్ష్మీనారాయణ, నారా నరసింహ, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ మహిళ నాయకురాలు శోభ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు 129వ జయంతి

### సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నేతలు

**హయత్ నగర్, జూలై 4 (జనం సాక్షి):** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు, అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా తెలంగాణ గిరిజన సమాఖ్య అధ్యక్షుడు బి. బిచ్చు నాయక్, జిల్లా కార్యదర్శి రమావత్ సక్రు నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి శంకర్ నాయక్ లు రంగారెడ్డి జిల్లా కోర్టు సమీపంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల్లో విప్లవ చైతన్యాన్ని రగిలించి, వారి హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమ బాట పట్టించిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. భారత స్వాతంత్ర్యం కోసం మన్యం ప్రాంతంలో బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డి పోరాడి, కేవలం 27 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. 1897 జూలై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగి గ్రామంలో జన్మించిన అల్లూరి సీతారామరాజు సంస్కృతం, జ్యోతిష్యశాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీ తదితర విద్యల్లో ప్రావీణ్యం సంపాదించి, మన్యం ప్రజలను స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేశారని గుర్తు చేశారు. 1924 మే 7న కొయ్యూరు సమీపంలో బ్రిటిష్ సైన్యానికి చిక్కిన అల్లూరి సీతారామరాజును ఎలాంటి విచారణ లేకుండా కాల్చి చంపడం భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అత్యంత విషాదకర ఘట్టమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, త్యాగం, పోరాట స్ఫూర్తిని భావితరాలకు చేరవేస్తూ సమాజ హితం కోసం కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# పాడి రైతులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం

- ఉపాధి హామీలో షెడ్ల నిర్మాణానికి భూమిపూజ
- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్

బొంరాస్ పేట, జూలై 4 (జనం సాక్షి): ఉపాధి హామీ పథకంలో పాడి రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్ అన్నారు.శనివారం మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన కోడిముక్కు యాదమ్మ అనే మహిళ రైతుకు మంజూరైన పశువుల షెడ్డు నిర్మాణానికి సర్పంచ్ బందెయ్యతో కలిసి భూమిపూజ నిర్వహించారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వము అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ ఇలియాస్, పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, ఉప సర్పంచ్ తిరుపతయ్య, వార్డు సభ్యులు వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎల్లప్ప గౌడ్,నాయకులు చిన్న నర్సింలు, శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

### సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**కోట్‌పల్లి, జూలై 4 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో నిధులను విడుదల చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా కోట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు పంటల సాగు సమయంలో ఎదుర్కొనే పెట్టుబడి భారాన్ని తగ్గించేందుకు రైతు భరోసా పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నారని కొనియాడారు. వ్యవసాయమే తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. రైతు భరోసా నిధుల విడుదలతో లక్షలాది మంది రైతులు ప్రయోజనం పొందుతున్నారని, ఈ నిధులు ఖరీఫ్ సాగుకు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రైతుల అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పాలాభిషేకం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డికి జైకొడుతూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు. రైతు భరోసా నిధులను విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, రైతుల పట్ల ప్రభుత్వం ఇదే విధమైన చిత్తశుద్ధితో పనిచేయాలని ఆకాంక్షించారు.

ఈకార్యక్రమం లో టీపిసిసి సోషల్ మీడియా సెక్రటరీ చామల రఘపతి రెడ్డి,కోట్ పల్లి మండలం సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు డాక నీలమ్మ మహేశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య,మాజీ మండలం అధ్యక్షులు నర్సింగ్ నాయక్,తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పగిద్యాల నర్సింహా రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ సర్పంచ్ మందులు శ్రీనివాస్,అక్బర్,మండలం ఏసిసెల్ అధ్యక్షులు శశికంత్,మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, మండలం సోషల్ మీడియా కోఆర్డనేటర్ జడల గోవర్ధన్,బార్వద్ సర్పంచ్ బైండ్ల ప్రతిభ రమేష్,కంకాణల్ పల్లి సర్పంచ్ పట్లోళ్ల రాజేందర్ రెడ్డి,ఎన్నారం ఉప సర్పంచ్ ముస్కుల వీరేందర్ రెడ్డి,బార్వద్ మాజీ ఎంపీటీసీ నర్సింహా రెడ్డి,కోట్ పల్లి మాజీ సర్పంచ్ గ్యానేశ్వర్, కోట్ పల్లి మాజీ ఉప సర్పంచ్ రియాజ్,సీనియర్ నాయకులు పట్లోళ్ల వెంకట్రాంరెడ్డి, ఏసన్న, పెంట రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రమేష్ నాయక్, బంధ్యయ్య, మాధవ్, వేల్చల్ పాండు, లవకుమార్, హైమద్ ఖురేషి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ,ఉపాధ్యాయలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వినతి



**బొంరాస్ పేట, జూలై 4(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ,ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ శనివారం స్థానిక తహసిల్దార్ పద్మావతికి తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షులు బాకారం మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము అధికారంలోకి వచ్చేముందు ఉద్యోగ ,ఉపాధ్యాయులకు ఎన్నో హామీలను ఇచ్చిందని,పిఆర్సి ప్రకటన చేస్తామని,పెండింగ్ డీఎలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. పిఆర్సి కమిటీ వేసి 36 నెలలు గడిచిన కమిటీ నివేదిక తెప్పించుకోకపోవడం దురదృష్టకరమని, ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయుల కరువు భత్యం అందక, పిఆర్సి అమలు కాక ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాకారం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మహేష్,కార్యదర్శి ఆదర్శ్, లక్ష్మీకాంత్, కృష్ణ,మాధవరెడ్డి,గోపాల్, శ్రీనివాస్, నర్సింలు, పలువురు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# యాలల్ మండలంలో కరెంటు సమస్యలపై డిఈ కార్యాలయంలో చర్చలు

- పాత లైన్మెన్ ప్రవీణ్‌ను తిరిగి నియమిస్తున్నట్లు హామీ
- వర్షాకాలం దృష్ట్యా విద్యుత్ స్తంభాల కోసం వినతి

**యాలాల జులై 4(జనంసాక్షి) :** యాలల మండలంలో నెలకొన్న కరెంటు సమస్యలపై శనివారం డిఈ (విద్యుత్) కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యాలాల్ మండల ఎఈ తో పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఈ స్పందిస్తూ, మండలంలోని విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాత లైన్మెన్ ప్రవీణ్‌ను తిరిగి మన మండలానికి లైన్మెన్‌గా నియమిస్తున్నామని ప్రకటించారు. దీంతో గ్రామాల్లో త్వరితగతిన ఫిర్యాదుల పరిష్కారం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, దెబ్బతిన్న మరియు అదనపు విద్యుత్ స్తంభాల అవసరం గురించి కూడా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. అయితే ప్రస్తుతం స్తంభాలు అందుబాటులో లేవని, ప్రభుత్వం నుంచి సరఫరా అందిన వెంటనే మండలానికి కేటాయిస్తామని డిఈ కార్యాలయ అధికారులు హామీ ఇచ్చారు.విద్యుత్ సమస్యలపై ఇరు అధికారులు సానుకూలంగా స్పందించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గాలికి వదిలేస్తున్న వ్యాపారులు

### పోలీస్ స్టేషన్ ముందున్న డ్రైనేజీనే డంపింగ్ యార్డ్‌గా మార్చిన ఘటన కలకలం. కంటికి కునుకు లేకుండా కష్టపడితే... చెత్త వేసి కాలుష్యం చేస్తున్నారా.



**తాండూరు జులై 4(జనంసాక్షి) :** కార్మికుల శ్రమ వెలకట్టలేనిది. రోజంతా కంటికి కునుకు లేకుండా వీధులు ఊడ్చి, చెత్తను తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని కొందరు వ్యాపారస్తులు గుర్తించడం లేదు. ఫలితంగా తాండూరు పట్టణంలో పరిశుభ్రత గాలిలో కలిసిపోతోంది. పట్టణంలోని పలు వీధుల్లో వ్యాపారస్తులు ఎక్కడపడితే అక్కడ చెత్తను పడేస్తున్నారు. ముఖ్యంగా తాండూరు పోలీస్ స్టేషన్ ముందున్న ప్రధాన డ్రైనేజీని కొందరు వ్యాపారులు బహిరంగ డంపింగ్ యార్డ్‌గా మార్చడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది.ప్లాస్టిక్ కవర్లు, కూరగాయల వ్యర్థాలు, ఇతర వ్యర్థాలతో డ్రైనేజీ పూర్తిగా మూసుకుపోయింది. దీంతో మురుగునీరు రోడ్డుపైకి పొంగి, దుర్వాసన వెదజల్లుతోంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిసరాల్లోని దుకాణదారులు, స్థానిక నివాసితులు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచే కార్మికులు వచ్చి ఊడ్చి వెళ్తున్నారు. కానీ కొందరు వ్యాపారులు రాత్రికి రాత్రే మళ్లీ చెత్తను డ్రైనేజీలో కుప్పలుగా పోస్తున్నారు. చట్టాన్ని, నిబంధనలను సైతం లెక్క చేయడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలో ఇప్పటికే మున్సిపాలిటీ చెత్త సేకరణ వాహనాలు రోజూ తిరుగుతున్నా, వ్యాపారస్తులు వాటిని ఉపయోగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పారిశుద్ధ్య సిబ్బంది చెబుతున్నారు.ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు, పోలీసులు వెంటనే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, చెత్త వేసేవారిపై జరిమానాలు విధించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. కాలుష్యం లేని, శుభ్రమైన తాండూరు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# పేద విద్యార్థులకు 'ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్' అండ: ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు స్కూల్ బ్యాగుల పంపిణీ

**యాచారం, జులై 4(జనం సాక్షి) :** యాచారం మండల కేంద్రంలోని మొండి గౌరెల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్కూల్ బ్యాగులను ఘనంగా పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్‌పర్సన్ నాయిని లహరి నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పిల్లలందరికీ బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేద విద్యార్థుల చదువుకు ఎన్ఎన్ఆర్ ఫౌండేషన్ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలన్ రమాదేవి మల్లారెడ్డి , ఉప సర్పంచ్ బండే కుమార్, వార్డు సభ్యులు, ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి తొలి శంఖారావం..

### టిపిఎస్కే గౌరవ అధ్యక్షులు జి. రాములు..

**ముషీరాబాద్, జూలై 4 (జనం సాక్షి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం (ప్రజాఖ) రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి. రాములు అన్నారు. దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా శనివారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన నివాళి సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ విముక్తి పోరాటానికి వెలిగిన తొలి జ్యోతి అని అన్నారు. దౌర్జన్యాలు, దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా రైతాంగాన్ని చైతన్యపరిచిన మహనీయుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు.నేటికీ దొడ్డి కొమురయ్య పేరు అన్యాయాన్ని ఎదిరించే ధైర్యానికి, దోపిడీని ప్రశ్నించే స్వరానికి, సమాన సమాజ నిర్మాణ సంకల్పానికి ప్రతీకగా నిలిచిందని చెప్పారు. దొడ్డి కొమురయ్య ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జి. బుచ్చిరెడ్డి, బీరయ్య, కృష్ణ ప్రసాద్, రజిత, కె. ఇందిర, విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థులు, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం కార్యకర్తలు పాల్గొని దొడ్డి కొమురయ్యకు ఘనంగా నివాళులర్పించారు.